# ఉయ్యాల పాట

ప్రతి తెలుగింటా తల్లులు తమ శిశువులకు ఉయ్యాల పాట తప్పక పాడతారు. అందులో రామాలాలీ పాట అద్భుతమయిన సాహిత్యము మరియు సంగీత లక్షణాలతో కూడుకుని ఉంటుంది.అదే మిటో మరి ఇప్పుడి మనము ఆస్వాదిద్దామా?

రామాలాలీ మేఘశ్యామాలాలీ
తామరస నయన
దశరథ నయనా లాలీ ||రామా||

శ్రీరామ లోక నాయకా
శేషశయన నారాయణాచ్యుతా
ననుగన్న తండ్రీ ||రామా||

చిన్ని నవ్వుల నాయన
చిన్ని నాయన్న రారా
నీకు పాలు ఇచ్చేను
వెన్నెపాలు నెయ్యి ఉగ్గు
బాలుడా నీవు తిన్నగా వచ్చి
సేవించవయ్యా తియ్యంగానుండు ||రామా||



PDF created with pdfFactory trial version www.pdffactory.com

సంపెంగ నూనె తలంటి పోసేను
సామీ నీకు ఇంపు తోడుగా
కురులు దువ్వి కర్పూర
దూపమునేసేను నిదరా పొమ్మ ||రామా||

అందాలతొట్టిలో నీవు
సద్దుసేయక నిద్దర పోరా
పక్కనే సౌమిత్రి ఉండేను ||రామా||

Keywords: uyyAla pATa, ooyala pATalu, uyyAla paaTalu, teluginTi jAnapada sAhityam, rAmA lAlI mEgha ShyAmA lAlI



PDF created with pdfFactory trial version www.pdffactory.com